అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 168. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.19.03.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేయండి

హైదరాబాద్.అమృత్ తెలంగాణ:గిరిజన సంక్షేమశాఖలోని పండిట్, పి.ఇ.టి పోస్టులను ప్రస్తుత విద్యా సంవత్సరంలోగా అప్‌గ్రేడ్ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. పండిట్, పి.ఇ.టి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదన గురించి వివరణివ్వాలని అన్నారు. ఎప్పటిలోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందో చెప్పాలని కోరారు. భద్రాచలం, ఏటూరు నాగారం ఐటీడీఏల పరిధిలోని గిరిజన సంక్షేమ హాస్టళ్లను రెసిడెన్షియల్ పాఠశాలలుగా మార్చిన నేపథ్యంలో అక్కడ టీచర్ పోస్టులను మంజూరు చేశారా? అని ప్రశ్నించారు. గత ఆరు సంవత్సరాలుగా తాను ఇవే అంశాలను పదే పదే ప్రస్తావించినట్టు గుర్తుచేశారు. నర్సిరెడ్డి ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానమిస్తూ పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలోని 50 గిరిజన సంక్షేమ హాస్టళ్లను ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలుగా మార్చామనీ, అక్కడి ప్రాంగణాల్లోనే వాటిని నడిపిస్తున్నామని చెప్పారు.

## అభినందనలు నాకు కాదు..రాహుల్‌కి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఈ అభినందనలు నాకు కాదు.. రాహుల్ గాంధీకి అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీసీ సంఘాల నేతలకు సూచించారు. బీసీ బిల్లుకు ఏకగ్రీవ ఆమోదానికి కృషి చేసినందుకు మంగళవారం అసెంబ్లీలో ఆయా నేతలు సీఎంను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం వారితో మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులసర్వే నిర్వహించామన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని గుర్తు చేశారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలనీ,.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందన్నారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులసర్వే నిర్వహించామని వివరించారు. అసెంబ్లీలో ఫిబ్రవరి నాలుగుకు ప్రత్యేక స్థానముందని చెప్పారు.

# అసెంబ్లీ గ్రీన్ సిగ్నల్.. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవం




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎస్సీ వర్గీకరణ బిల్లును మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో దశాబ్దాలుగా జరుగుతున్న ఎస్సీ వర్గీకరణ పోరాటానికి గొప్ప విజయం లభించింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం శాసన సభలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టింది. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మంగళవారం బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఆమోదం పొందడమనేది కాంగ్రెస్ ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. రాజకీయాలకతీతంగా అన్ని పార్టీలు దీనికి మద్దతివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లుపై జరిగిన చర్చలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంఐఎం సభ్యులు మాజిద్ హుస్సేన్, సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, బీజేపీ నుంచి పాయల్ శంకర్‌తో పాటు శాసన సభ్యులు కడియం శ్రీహరి, కందుల సామేల్, కె.సత్యనారాయణ, మాణిక్‌రావు, కోట లక్ష్మీకాంతరావు, వివేక్ వెంకటస్వామి, కాలే యాదయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటున్నదని తెలిపారు. పార్టీలో, ప్రభుత్వంలో ఎస్సీలకు కాంగ్రెస్ ఎన్నో అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. 'బాబూ జగ్జీవన్‌రామ్‌కు మా పార్టీ కేంద్రంలో ఆయా శాఖల బాధ్యతలు అప్పగించి గౌరవించింది. దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వ్యక్తి దామోదరం సంజీవయ్యను సీఎంగా చేసింది కాంగ్రెస్ పార్టీయే. ఉమ్మడి రాష్ట్రంలోనూ ఎస్సీ వర్గీకరణ కోసం అనేక పోరాటాలు జరిగాయి. దశాబ్దాలుగా సాగిన ఉద్యమంలో ఎంతో మంది ప్రాణాలు అర్పించారు. 2004లో ఉషా మెహ్రా కమిటీ వేసి సమస్య పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రయత్నించింది. ఇన్నాళ్లకు నేను సీఎంగా ఉండగానే సమస్య పరిష్కారం కావడటం సంతోషకరం. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన గంటలోపే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం ప్రకటించాం. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించాం. ఆ కమిటీ సూచన మేరకు షమీమ్ అక్తర్ కమిషన్ ఏర్పాటు చేశాం. కమిషన్..ప్రజల నుంచి 8,681 దరఖాస్తులను స్వీకరించింది. కమిషన్ నివేదికను ఏ మాత్రం మార్చకుండా ఆమోదించాం. 59 ఎస్సీ ఉపకులాలను మూడు గ్రూపులుగా కమిషన్ విభజించింది. 59 కులాలు ఇప్పటివరకు పొందిన ప్రయోజనాల ఆధారంగా కమిషన్ సిఫారసులు చేసింది" అని సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించిన సభ్యులకు ఈ సందర్భంగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచాలన్న ప్రతిపాదనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. రిజర్వేషన్లను పెంచడానికి సహేతుకమైన విధానం పాటించాల్సి ఉందన్నారు. 2026 జనాభా లెక్కలు పూర్తయిన తర్వాత ఆ జనాభా నిష్పత్తి మేరకు ఎస్సీ రిజర్వేషన్లను 15 నుంచి 18 శాతానికి పెంచడానికి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. రిజర్వేషన్లను పెంచడంతో పాటు దామాషా ప్రకారం గ్రూపు 1, 2, 3 కేటగిరీల వర్గీకరణ బాధ్యతను కూడా తాము తీసుకుంటామని స్పష్టం చేశారు. "ప్రస్తుత రిజర్వేషన్లను పెంచాలంటే సహేతుకమైన విధానం పాటించాల్సి ఉంటుంది. 2011 జనాభా లెక్కలు మాత్రమే అధికారికంగా అందుబాటులో ఉన్నాయి. చట్టపరంగా ఎలాంటి చిక్కులు ఎదురుకాకుండా రిజర్వేషన్లు పెంచాలంటే, కేంద్ర ప్రభుత్వం 2026 జనాభా లెక్కలు చేపడితే ఆ జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడానికి వీలవుతుంది" అని వివరించారు. షెడ్యూల్డు కులాలకు మరింత ప్రయోజనం చేకూర్చే విషయంలో ప్రభుత్వం పారదర్శకమైన కార్యాచరణ చేపడుతుందనీ, ఇలాంటి విషయాల్లో భేషజాలు లేకుండా అందరినీ సంప్రదించి వారి అభిప్రాయాల మేరకు ముందుకు వెళుతామని వివరించారు. వర్గీకరణ సమస్యకు శాసనసభ శాశ్వతమైన పరిష్కారం చూపించడం ఒక చారిత్రాత్మకమైన సందర్భంగా సీఎం అభివర్ణించారు. వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. కఋష్ణమాదిగతో పాటు చాలా మంది మూడు దశాబ్దాలకు పైగా ఈ పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని గుర్తు చేశారు. ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఆ కుటుంబాల్లో విద్యావంతులుంటే రాజీవ్ యువ వికాసం పథకం కింద చేయూతనందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి దామోదర రాజనర్సింహ నేతఅత్వంలో ఎస్సీ శాసనసభ్యులందరూ ఒక కమిటీగా ఢిల్లీ వెళ్లి ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తమ వాదనను బలంగా వినిపించడం, సుప్రీంకోర్టు తీర్పు వెలువడటం, ఆ వెంటనే వంద శాతం అమలు చేస్తామంటూ శాసనసభలో ప్రకటన చేసిన పరిణామాలను ఆయన వివరించారు. సామాజిక, విద్య, ఆర్థిక రంగాల్లో పూర్తిగా వెనుకబడిన వర్గాలను గ్రూప్ 1 కింద 15 ఉపకులాలను పరిగణనలోకి తీసుకుని వారికి ఒక శాతం రిజర్వేషన్, మధ్యస్తంగా లబ్ధిపొందిన 18 ఉప కులాలను గ్రూపు 2 కింద తీసుకుని వారికి తొమ్మిది శాతం రిజర్వేషన్లు, గణనీయంగా ప్రయోజనం పొందిన కులాలను గ్రూపు 3 కింద పరిగణిస్తూ వారికి 5 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేశామని తెలిపారు.

చరిత్రలో నిలిచి పోతుంది: దామోదర రాజనర్సింహ

దశాబ్దాలుగా మగ్గుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపిందనీ, ఇది చరిత్రలో నిలిచి పోతుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ యువతకు ఆదర్శమన్నారు. తమ ప్రభుత్వం ఫిబ్రవరి 4న సామాజిక న్యాయం దినంగా ప్రకటించిందని గుర్తు చేశారు. ఎస్సీవర్గీకరణకు అనేక చారిత్రాత్మక కారణాలు దారి తీశాయన్నారు. ఆగస్టు 1, 2024 సుప్రీం కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ 'ల్యాండ్ మార్క్'గా నిలిచిపోతుందన్నారు. ఈ చట్టం ద్వారా ఎస్సీ వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో సమాన అవకాశాలు దక్కుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 1950-65 మధ్యలోనే ఎస్సీల సమస్యలపై లోకూర్ కమిటీ వేసిందని గుర్తు చేశారు. ఆ వర్గాలకు ప్రభుత్వ ఫలాలు ఏ విధంగా అందాలో ఆ కమిషన్ తెలిపిందని వివరించారు. అయినా సమాన పంపిణీ, సమాన ప్రయోజనాలు దక్కలేదని చెప్పారు. ఈ దిశలోనే ఎస్సీవర్గీకరణ ప్రక్రియను మొట్టమొదట పంజాబ్ రాష్ట్రం అమలు చేసిందన్నారు. ఆ తర్వాత హర్యానా, తమిళనాడు వర్గీకరణను చేపట్టాయని వివరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున కొనసాగుతున్న వర్గీకరణ ఉద్యమ నేపథ్యంలో ఆనాటి ప్రభుత్వం రామచంద్రరాజు కమిషన్‌ను నియమించిందని చెప్పారు. ఆ కమిషన్ సిఫారసులమేరకు ఏ,బీ,సీ,డీ వర్గీకరణ జరిగిందని తెలిపారు. కులాల మధ్య వెనుకబాటు, జనాభా, చారిత్రాత్మక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారని చెప్పారు. ఈ వర్గీకరణ చెల్లదంటూ 2004లో సుప్రీం కోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. తదనంతరం కూడా అనేక ఉద్యమాలు కొనసాగాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుని సుప్రీం కోర్టులో బలమైన వాదనలు వినిపించిందని తెలిపారు. ఫలితంగా సుప్రీం కోర్టు తీర్పు అనుకూలంగా వచ్చిందని గుర్తు చేశారు. ఆ వెంటనే సర్కార్ వర్గీకరణకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేసి శాసనసభలో అమోదింపజేసిందని పేర్కొన్నారు. వర్గీకరణ విషయంలో తమ సర్కార్ తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు.

2026 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు పెంచుతాం: ఉత్తమ్

ఎస్సీ రిజర్వేషన్లపై అపోహాలు వద్దనీ, 2026 జనాభా లెక్కల ప్రకారం పెంచుతామని మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రస్తుత ఎస్సీ వర్గీకరణను 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఎస్సీల్లో క్రిమిలేయర్‌ను అమలు చేయాలనే ఏకసభ్య కమిషన్ చైర్మెన్ సూచనను తమ ప్రభుత్వం అంగీకరించలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో చిత్తశుద్ధితో వర్గీకరణ పూర్తి చేశామని తెలిపారు. ఇంత చారిత్రాత్మకమైన నిర్ణయంలో తాను భాగస్వామిని కావడం ఎంతో సంతోషకరమని వివరించారు. తమ ప్రభుత్వం పకడ్బందీ ప్రణాళికతో ఎస్సీ వర్గీకరణ చట్టం తెచ్చిందని చెప్పారు.

ఎస్సీ వర్గీకరణకు బేషరతుగా మద్దతు :ఎంఐఎం సభ్యులు మాజీద్ హుస్సేన్

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు బేషరతుగా మద్దతిస్తున్నట్టు ఎంఐఎం సభ్యులు మాజిద్‌హుస్సేన్ ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణపై శాసనసభలో సోమవారం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లుపై మాజిద్ మాట్లాడారు. మూడు కేటగిరీలను నాలుగు కేటగిరీలుగా మార్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 15 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిల్లులో పొందు పర్చారనీ,, దాన్ని 18 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజకీయాలకతీతంగా తమ పార్టీ బిల్లును స్వాగతిస్తున్నట్టు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకం : కాంగ్రెస్ సభ్యులు వేముల వీరేశం, కోట లక్ష్మీకాంతారావు, వివేక్

ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మకమని కాంగ్రెస్ సభ్యులు వేముల వీరేశం, కోట లక్ష్మీకాంతారావు, వివేక్ వెంకటస్వామి అన్నారు. 30 ఏండ్ల కలను రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ సాకారం చేసిందని కొనియాడారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పుడే ఎస్సీల అభివృద్ధికి పాటు పడ్డాయని గుర్తు చేశారు. ఇందిరాగాంధీ హయాంలో గరీబీ హఠావో నినాదంతో ఎస్సీలకు పక్కా ఇండ్లు, అసైన్డ్ భూములు ఇచ్చామని పేర్కొన్నారు. తాము ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని అన్నారు.

ఎస్సీలను రాజకీయాలకు వాడుకున్నారు : బీఆర్ఎస్ సభ్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి

ఎస్సీలను కాంగ్రెస్, బీజేపీ రాజకీయాల కోసం వాడుకున్నాయని బీఆర్ఎస్ సభ్యులు వేముల ప్రశాంత్‌రెడ్డి విమర్శించారు. 2004 నుంచి 14 వరకు కాంగ్రెస్, 2014 నుంచి 2024 వరకు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్నా వర్గీకరణకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడ్డప్పటి నుంచి బీఆర్ఎస్ అనేక మార్లు ఇదే శాసన సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో ఎస్సీల అభివృద్ధికి కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు మాణిక్‌రావు, కడియంశ్రీహరి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు తమ పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్నట్టు ప్రకటించారు.

కేంద్రం చొరవ వల్లే వర్గీకరణ : బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవ వల్లే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని బీజేపీ సభ్యులు పాయల్ శంకర్ అన్నారు. కేంద్రం సుప్రీంకోర్టులో అనుకూలంగా అఫిడవిట్ దాఖలు చేయడంతోనే తీర్పు అనుకూలంగా వచ్చిందని గుర్తు చేశారు. గతంలో ఇదే శాసన సభలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి నాలుగు సార్లు ఏకగ్రీవ తీర్మానాలు చేసినప్పటికీ న్యాయం స్థానంలో ఎందుకు నిలువలేదని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

దేశవ్యాప్తంగా అమలు చేయాలి : సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని

ఎస్సీ వర్గీకరణను దేశవ్యాప్తంగా అమలు చేయాలని సీపీఐ శాసన సభా పక్ష నేత కూనంనేనిసాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్న రాష్ట్రాల్లో తెలంగాణ నాలుగోదనీ, ఆయా రాష్ట్రాలు ప్రతేక చట్టాలు చేసి అమలు చేయడం వల్ల సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. అలా కాకుండా దేశవ్యాప్తంగా అమలు చేసేందుకు వీలుగా పార్లమెంట్‌లో కేంద్రం చట్టం చేయాలని కోరారు. రెల్లి కులస్థులను మూడవ కేటగిరి నుంచి ఒకటవ కేటగిరికి మార్చాలని సూచించారు. అసంతృప్తిగా ఉన్న ఎస్సీ ఉప కులాల వారిని పిలిచి వారితో మాట్లాడాలని ప్రభుత్వాన్ని కోరారు. వర్గీకరణతోనే ఎస్సీ కులాల జీవితాలు మారవనీ, వారికి కేటాయించిన సబ్‌ప్లాన్ నిధులను వారికే ఖర్చు చేయడంతో పాటు బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీది బీసీ విద్రోహ చరిత్ర



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: దేశంలో బీసీలకు ద్రోహం చేసిందే కాంగ్రెస్ పార్టీ అని, బీసీల వెనుకబాటుతనానికి ఆ పార్టీ వైఖరే కారణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. మండల్ నివేదికపై గతంలో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారని తెలిపారు. ప్రస్తుతం రాహుల్‌గాంధీ బీసీలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మంగళవారం శాసనమండలిలో బీసీ బిల్లులపై ఆమె మాట్లాడుతూ ఆ బిల్లులు విప్లవాత్మకమైనవనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు. అయితే రెండు బిల్లులు కాకుండా మూడు బిల్లులు పెట్టాల్సిందని అభిప్రాయపడ్డారు. రాజకీయ రిజర్వేషన్లకు కేంద్రం ఆమోదం అవసరం లేదని తేల్చి చెప్పారు. బూసాని కమిషన్ నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బీ.పీ.మండల్ కమిషన్ నివేదికను కాంగ్రెస్ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పదేండ్లు అమలు చేయలేదని గుర్తుచేశారు. అనంతరం వచ్చిన వీ.పీ.సింగ్ ప్రభుత్వం 1990లో అమలు చేసిందని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందంటూ నాడు రాజీవ్ గాంధీ వాదించారని ఆమె చెప్పారు. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ మాటలను కవిత వక్రీకరించారని ఆరోపించారు. కవిత మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం బీసీ గణన కోసం రూ.4,300 కోట్లు విడుదల చేసినా, నివేదికను మాత్రం బయటపెట్టలేదని తెలిపారు. ఆ నివేదికపై రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ సర్కారు వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికనూ కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించారనీ, ఆ లెక్కను ఏ ప్రాతిపదికన నిర్ణయించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 9 నెలలు కాపయాపన చేసిందనీ, బీఆర్ఎస్, ప్రజాసంఘాల ఒత్తిడితో డెడికేటెడ్ కమిషన్ వేసిందని తెలిపారు. ఆ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ లెక్కలు తప్పు చెబితే భవిష్యత్తులో ఆ వర్గాలకు రిజర్వేషన్లు, ప్రమోషన్లలో అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి వర్తించబోదనీ, కాబట్టి దానికి కేంద్రం ఆమోదం కావాలంటూ ఢిల్లీకి వెళ్లాలంటూ ప్రజలను మభ్యపెట్టవద్దని సూచించారు. రాజకీయ ,విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ ప్రవేశపెట్టిన బిల్లులో గ్రూపుల వారీగా రిజర్వేషన్లను ఎందుకు విభజించలేదని ప్రశ్నించారు. బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గతేడాది రూ.9,200 కోట్లను మాత్రమే కేటాయించిందని, ఈ బడ్జెట్‌లోనైనా ఇచ్చిన మాట ప్రకారం రూ.20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు బీసీల కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా ఇప్పటికీ 23 శాతానికి మించి ఎప్పుడూ భర్తీ కాలేదని తెలిపారు. యూపీఎస్సీలో 8 శాతం అవకాశాలే దక్కాయని చెప్పారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద 15 శాతం మాత్రమే సంపద ఉందనీ, ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# టన్నెల్‌లో జియోలాజికల్ సర్వే అధికారుల పరిశీలన



మహబూబ్‌నగర్ .అమృత్ తెలంగాణ:ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద స్థలాన్ని మంగళవారం జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు పరిశీలించారు. భూగర్భ నిర్మాణం, భూస్థాయిల మార్పులు, టన్నెల్‌లో మట్టి పెళుసు స్థితి, నీటి ప్రవాహం ప్రభావం వంటివి పరిశీలించారు. అధ్యయనం అనంతరం, వారు సహాయక చర్యలను మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ అధికారులు, రక్షణ సిబ్బంది, ఇంజినీర్లు, జియోలాజిస్టులు, అనుభవజ్ఞులైన రెస్క్యూ టీమ్‌లు సమన్వయంతో పని చేస్తున్నట్టు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డ్రిల్లింగ్ మెషిన్లు, సెన్సార్లు, రోబోటిక్ పరికరాలు వంటి సాధనాలను వినియోగించి సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. అలాగే, టన్నెల్ ఆఫీస్ వద్ద డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ సహాయక బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మంగళవారం ఉదయం కేరళకు చెందిన కడావర్ డాగ్స్ స్క్వాడ్ టన్నెల్‌లోకి వెళ్లినట్టు అధికారులు తెలిపారు. బోరింగ్ మిషన్ ఫ్లాట్‌ఫాం భాగాలని కత్తిరించే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు.

సమాంతరంగా టీబీఎంపైనున్న మట్టిని తొలగించడంతోపాటు టీబీఎంను కత్తిరించిన భాగాలను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, లోకో ట్రైన్ ద్వారా బయటికి పంపిస్తున్నట్టు తెలిపారు. మట్టిని కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తరలిస్తున్నట్టు చెప్పారు.

# దేవాదుల పూర్తికి కట్టుబడి ఉన్నాం

వరంగల్ :అమృత్ తెలంగాణ: దేవాదుల మూడు దశల్లోని పనులను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం దేవన్నపేటలో దేవాదుల ప్రాజెక్టు మూడో ప్యాకేజీ పంప్‌హౌస్‌ను సందర్శించారు. మోటర్‌ను స్విచాన్ చేసి వెళ్లాలని భావించినా, ఆ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు మూడో దశలోని ప్యాకేజీ 3కి సంబంధించి దేవన్నపేట పంప్‌హౌజ్‌లో మూడు మోటర్లను బిగించాల్సి ఉండగా, బుధవారం ఒక్క మోటర్‌నైనా రన్ చేయాలని నిర్ణయించామన్నారు. బుధవారం కేబినెట్ సమావేశంతోపాటు బడ్జెట్ సమావేశం ఉండటంతో మంగళవారమే ఇక్కడికి రావాల్సి వచ్చిందని తెలిపారు. ఆస్ట్రియా కంపెనీకి చెందిన మోటర్లను ఆ కంపెనీ ఇంజనీర్లు అమర్చుతున్నారని, ఎంత రాత్రయినా ఒక్క మోటర్‌నైనా స్విచ్చాన్ చేసి వెళ్తామని స్పష్టంచేశారు. దీని ద్వారా స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జనగామ, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి నియోజకవర్గాల్లో ప్రస్తుతమున్న సుమారు 50-60 వేల ఎకరాల రెండో పంటను కాపాడుకోవడానికి అవకాశముంటుందన్నారు. మోటర్ల స్విచ్చాన్ ప్రక్రియను ఆస్ట్రియా దేశానికి చెందిన 'ఆండ్రిట్జ్' కంపెనీ ఇంజనీర్ల బృందం పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఇంజనీర్లు చేస్తున్న పనులను స్వయంగా పర్యవేక్షించడం జరిగిందన్నారు. దేవాదుల ప్రాజెక్టుకు ఏఐబీపీ నిధుల విడుదల కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డితోపాటు తాను కూడా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసినట్టు చెప్పారు. దీనికి సంబంధించి డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేసి కేంద్రానికి సమర్పిస్తామన్నారు.

# కె ఆర్ కె కాలనీలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ప్రార్థనలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



మైనార్టీ సోదరులతో ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కేఆర్కె కాలనీలో మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులకు రోజా సందర్భంగా ఖార్జుర తినిపించి విందులో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, ఎస్కె ముబారక్ (వార్డు నం 7 మాజీ కౌన్సిలర్), ఎండి ఇర్ఫాన్, మక్కా మసీదు ఇమామ్ సాహెబ్, మౌజన్, సదర్ , నాయాబ్, సదర్ మరియు ఆల్ కమిటీ, అట్టు తల్వార్, ఎస్కె ఫరూక్, ఖైయుమ్ రాజా, ఫయాజ్ షామా, జలీల్, అజెమ్, md ముర్తుజా(మాజీ కౌన్సిలర్), md ఫిరోజ్, Dr. మహమ్మద్ ఫౌజాన్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి

## దెబ్బతిన్న వంద చెరువుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వండి

## చెప్పులరిగే దాకా తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు

## నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు

## ఎడ్ బెడ్ గ్రామంలో పంచాయతీరాజ్ నిధుల ద్వారా వేస్తున్న రోడ్డు 100 మీటర్లు తవ్వేశారు

## తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి

### శాసనసభలో గళం విప్పిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్





ఎడ్ బిడ్ లో పంచాయతీరాజ్ నిధుల ద్వారా వేస్తున్న రోడ్డు100 మీటర్ల లోతు తవ్వేసిన దృశ్యం



ఇంటి దర్వాజాల కన్నా రోడ్డు ఎత్తులో ఉండడం వల్లనే కాంట్రాక్టర్లు మట్టి తీయమని మేమే తెలిపామని ఎడ్ బిడ్ గ్రామ ప్రజలు అంటున్నారు



అసెంబ్లీలో ముధోల్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ మార్చ్ 18 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజక వర్గంలో గతంలో భారీ వర్షాలతో వంద చెరువులు దెబ్బతిన్నాయని, దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, చెరువుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. జీరో అవర్ లో శాసనసభలో ఆయన నియోజకవర్గ సమస్యలపై గళమెత్తారు. చెప్పులు అరిగేదాకా మంత్రుల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. హిప్నెల్లి చెరువు మరమ్మత్తులకు 60 లక్షల రూపాయల నిధులు, దొడర్న చెరువుకు 90 లక్షల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు ఫైనాన్స్ క్లియరెన్స్ కావడం లేదన్నారు. ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పంచాయతీరాజ్ రోడ్డును 100 మీటర్లు తవ్వేశారని, అధికారం ఉ ందని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఈ విషయంలో దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. గత ప్రభుత్వం అమ్మవారి ఆలయానికి 42 కోట్లు మంజూరు చేసి వెనక్కి తీసుకుందని, ఇప్పుడున్న ప్రభుత్వం ఆ నిధులను ఇచ్చి పనులను ప్రారంభించాలన్నారు. పలుమార్లు బాసర అభివృద్ధిపై మాట్లాడుతుంటే ప్రభుత్వంలో చలనం రాకపోవడం బాధాకరమన్నారు. త్వరలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని పనులను ప్రారంభించాలని అసెంబ్లీ సాక్షిగా ఆయన కోరారు. ప్రభుత్వం ఇవ్వకపోతే దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటామని, దీనికోసం అనుమతి ఇవ్వాలన్నారు. వసంత పంచమి వేళ గోదావరి నది ఘట్ల వద్ద రెండు లక్షల మంది పుణ్య స్నానమాచరిస్తే ఏర్పాట్లు లేక భక్తులు ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. దీంతో సంబంధిత శాఖ మంత్రి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకువస్తామని నోట్ చేసుకుంటున్నట్లు చెప్పారు.

# మార్కండేయ ఆలయానికి నిధుల మంజూరు.

## మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి చేతులమీదుగా ప్రొసిడింగ్ అందజేత



నిర్మల్ జిల్లా బైంసా మార్చ్ 18 అమృత్ తెలంగాణ ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి నివాసంలో బైంసా పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయం టెండర్ ప్రక్రియ అప్రూవల్ కాలేదని సంఘ సభ్యులు విన్నవించగా వెంటనే ఈ విషయాన్ని మన ఇన్చార్జి మంత్రి సీతక్క దృష్టికి మరియు మన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దృష్టి కి తీసుకువెళ్లి టెండర్ అప్రూవల్ కాపీని ఈరోజు కుల సంఘ సోదరులకు అందజేయడం జరిగింది. ఇప్పుడు గుడి నిర్మాణ పనులు చేయటానికి అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు మహేష్, సలహాదారు కాశీరాం, సభ్యులు ధర్మపురి,సాయినాథ్,మరియు మాజీ ఏఎంసీ చైర్మన్ పిప్పర కృష్ణ ఏఎంసీ డైరెక్టర్ తోట రాము పాల్గొన్నారు

# బోసి గ్రామంలోని సీసీ రోడ్లకు నిధుల మంజూరు..

## తన నివాసంలో ప్రొసీడింగ్ కాఫీ అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి.



నిర్మల్ జిల్లా తానూరు మార్చ్ 18 అమృత్ తెలంగాణ తానూర్ మండలంలోని బోసి గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 14 లక్షల రూపాయలు డ్రైన్ మరియు సిసి రోడ్డు కోసం సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి, గ్రామస్తులకు అందజేయడం జరిగింది. నిధులు మంజూరు చేసినందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన శాసనసభ్యులు . మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ గడ్డన్న కాకా నుండి ఇప్పటి వరకు తన సొంత ఊరి లాగా చూస్తూ గ్రామం యొక్క అభివృద్ధి కి చేస్తున్న కృషిని ఎల్లా వేళల మారవా కుండా ఉంటామని అన్నారు.మాజీ శాసనసభ్యులు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉత్తంభాలే రావు ,నాగేష్, మ్. గంగాధర్, నర్సయ్య, గంగాధర్, సంజయ్,రమణాగౌడ్, సాయి పాల్గొన్నారు

# ఒత్తిడిని అధిగమించి విజయాన్ని సాధించాలి - వాడేకర్ లక్ష్మణ్, మోటివేషన్ స్పీకర్





పాఠశాల విద్యార్థులకు ప్యాడ్లను అందజేస్తున్న దృశ్యం



మోటివేషనల్ స్పీకర్ వాడేకర్ లక్ష్మన్ను సన్మానించిన ఉపాధ్యాయులు

నిర్మల్ జిల్లా భైంసా మార్చ్ 18 అమృత్ తెలంగాణ భైంసా మండలం వనాల్పడ్ గ్రామం లో స్థానిక ప్రభుత్వ వానాల్పడ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు.

పరీక్షలలో ఒత్తిడిని జయించాలి - విజయాన్ని అందుకోవాలి

వారు మాట్లాడుతూ, "పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదు. అవి మన భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప అవకాశాలు" అని చెప్పారు.ల "ఒత్తిడిని అధిగమించాలంటే మంచి ప్రణాళిక, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అవసరం" అని వివరించారు.

పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు ముఖ్యమైన సూచనలు

పరీక్షకు ముందు సిలబస్‌ను సరైన విధంగా ప్రణాళిక చేసుకోవాలి

విద్యార్థులు తమ బలహీనమైన విషయాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ప్రతి రోజు కొంత సమయం కేటాయించి రివిజన్ చేసుకోవడం అవసరం.

సమయాన్ని సరిగ్గా ఉపయోగించాలి

పరీక్షల ముందు చివరి నిమిషం చదువులకు ఆసరా లేకుండా ముందుగానే ప్రిపరేషన్ పూర్తి చేసుకోవాలి. ప్రతిరోజు టైమ్ టేబుల్ రూపొందించి చదువుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి

పరీక్షల సమయంలో ఒత్తిడి అధికంగా ఉంటుందని, అలాంటప్పుడు నిద్ర తగ్గించుకోవడం, అనారోగ్యం పాలుకావడం ప్రమాదకరం. తగినంత విశ్రాంతి తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం విజయానికి దోహదపడతాయి.

ప్రశ్నపత్రాన్ని అర్థం చేసుకుని సమయాన్ని సమర్థవంతంగా వినియోగించాలి

పరీక్షల్లో ప్రశ్నలను పూర్తిగా చదివి, అవగాహన చేసుకున్న తర్వాతనే సమాధానాలు రాయాలి. ముఖ్యంగా సమయం తగ్గిపోకుండా ముందు నమ్మకంగా తెలిసిన ప్రశ్నలుattempt చేయడం మంచిది.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

"నేను చేయగలను" అనే ధైర్యం విద్యార్థులకు విజయాన్ని అందించగలదు. పరీక్షలకు ముందు ధ్యానం చేయడం, చక్కటి విశ్రాంతి తీసుకోవడం, ప్రాణాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చు.

ఆరోగ్యంగా ఉండాలి – విజయాన్ని సొంతం చేసుకోవాలి

"తాజాదనం, ఆరోగ్యమే మంచి ఫలితాలకు మార్గం" అని లక్ష్మణ్ గారు వివరించారు.

విద్యార్థులు జాగ్రత్తగా, నియమంతో, సరైన ఆహారం తీసుకుంటూ, నిద్రలేమితో ఒత్తిడికి గురి కాకుండా ముందుకు సాగాలని చెప్పారు.

విద్యార్థులకు మద్దతుగా ఉపాధ్యాయులు, అతిథులు

ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు రమేష్ గారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. వాడేకర్ లక్ష్మణ్ గారు పెన్నులను పంచి, విద్యార్థులకు తాము విజయాన్ని సాధించగలమనే విశ్వాసాన్ని కల్పించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధాన ఉ పాధ్యాయులు గణపతి, శేఖర్ వర్మ, జలపతి రెడ్డి, అమిత్ నాయక్, టీ. శ్రీనివాస్, మాలతి రెడ్డి, కే. రమేష్ తదితర ఉ పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

"నిద్ర తగినంత ఉండాలి – ఒత్తిడిని తగ్గించాలి"

"అధిక ఒత్తిడి విజయానికి అడ్డంకి, తగినంత విశ్రాంతి, సమయపాలన విజయానికి మార్గం" అని వాడేకర్ లక్ష్మణ్ గారు తేల్చి చెప్పారు. "ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే, విజయాన్ని సొంతం చేసుకోవడం సాధ్యం" అని విద్యార్థులను ప్రేరేపించారు.

# గొల్లమాడ గ్రామంలో (తొమ్మిది )లక్షల నిధులతో సిసి రోడ్డు పనులు... ప్రారంభించిన అన్ని పార్టీల నాయకులు...



గొల్లమడలో సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చి 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని గొల్లమడ గ్రామంలో తొమిది లక్షలరూపాయల నిధులతో రజక సంఘం నుండి పోచమ్మ టెంపుల్ వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు చేన్న మహేష్, పాపేన్ రాజేశ్వర్, దీక్షిత్ పటేల్, నాకేడి నవీన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కుబీర్ లో వెంటనే బోర్ వేయించి నీటి దాహం తీర్చిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



కుబీర్ లో బోర్ వేయిస్తున్న దృశ్యం



వెంటనే బోరు బండి పంపి గ్రామస్తుల కోరిక నెరవేర్చిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



నీళ్లు లేక ఇబ్బందులు పడుతూ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డిని కలిసి తమ గోడు వినిపించుకున్న కుబీర్ గ్రామస్తులు

నిర్మల్ జిల్లా కుబీర్ మార్చి 18 అమృత్ తెలంగాణ కుబీర్ మండల కేంద్రంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఉండటం వలన సుమారు 40 మహిళా సోదరీమణులు శనివారం రోజు మాజీ శాసనసభ్యులు జీ విట్టల్ రెడ్డి, వద్దకు దేగాం గ్రామంకు వచ్చి తమ గోడు చెప్పుకోవడం జరిగింది ఉన్న బోర్లలో నీరు రావడం లేదు చేన్లో నుండి తెచ్చుకుందాం అన్న అక్కడ కూడా బోర్లు లో నీరు రావడం లేదు మిషన్ భగీరథ నీరు అప్పుడప్పుడు వస్తున్నాయి రాత్రి వేళలో గ్రామంలో అక్కడక్కడ తాగునీటి కోసం తిరగడం జరుగుతుంది ఈ విషయాలు మాజీ ఎమ్మెల్యే కు తెలియజేయడం జరిగింది వారు దీనిపై స్పందించి సోమవారం రోజున బోర్వెల్ ను పంపటం జరిగింది బోర్ వేసిన చోట నీరు కూడా చాలా బాగానే పడ్డాయి ఆ ప్రాంతం మహిళలు, పురుషులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కుమాజీ శాసనసభ్యులు జి విట్టల్ రెడ్డి,కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు

# వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు షెడ్యూల్ ప్రకారం ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజూ త్రాగు నీటిని అందించాలన్నారు. బస్టాండులు , ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, త్రాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పశువులకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు బావులకు మరమ్మత్తులు చేయాలన్నారు. త్రాగు నీటి వృదాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట త్రాగు నీటి పైపులకు మరమ్మత్తులు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగివున్న ప్రతీ ఒక్కరికీ ఉపాధిని కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలు సరిపడినన్ని ఉపాధి హామీ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైనచోట ఈజీఎస్ నిధుల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల పరిధిల్లోని ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న ఆదాయ, కుల, నివాస, తదితర పౌరసేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ వెంట వెంటనే పూర్తిచేయాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పలు పౌరసేవల ధ్రువీకరణ పత్రాల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జెడ్పి సిఈఓ గోవింద్, అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపిడిఓలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ లో గర్జించిన వందలాది మంది అంగన్వాడీలు




ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: అంగన్వాడీ సమస్యలను అసెంబ్లీ లో చర్చించాలని చర్చించి పరిష్కరించాలని సిఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కే.సునీత డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో 48 గంటల మహాధర్నా, కలెక్టరేట్ ఎదుట నిర్వహించారు. సోమవారం ఉదయం నిరసన ప్రారంభమైంది. మధ్యాహ్నం, రాత్రి వేళల్లో అక్కడే వంటావార్పు నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో నృత్యాలు చేసి రాత్రి అక్కడే బస చేసుర్వు నిరసన తెలిపారు. రెండవ రోజు మంగళవారం దీక్ష శిబిరం నుండి కలెక్టరేట్ గెట్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడి బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలుచేస్తూ హెూరెత్తించారు. దాదాపు గంట పాటు నిరసన తెలిపారు. అనంతరం వారి వద్దకు కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాగా ఆమెకు వినతిపత్రం అందజేసి తమ సమస్యలను విన్నవించారు. అప్పుడు అంగన్వాడీలు తమ నిరసన విరమించి 48 గంటల ధర్నాకు ముగింపు పలికారు.

ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్రం

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రయివేటీకరణ విధానాల ద్వారా ఐసిడిఎస్ క్రమంగా నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని తెచ్చిందని ఇది అమలు జరిగితే ఐసిడిఎస్ స్వతంత్రంగా ఉండదన్నారు. ఐసిడిఎస్ లో అనేక మార్పులు చోటు చేసుకుంటాయని ఐసిడిఎస్ లేకుండాపోయే పరిస్థితి దారితీస్తుందని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా అంగన్వాడీలందరూ ఐసిడిఎస్ పరిరక్షణ బలోపేతం కోసం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్నారు కానీ కేంద్ర ప్రభుత్వం ప్రతీ ఏటా బడ్జెట్ లో ఐసీడీఎస్ కు నిధులు తగ్గిస్తూ నిర్వీర్యం చేస్తున్నదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా గట్టిగా నిలబడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది కానీ ఆ అంశాలను కాంగ్రెన్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ఇచ్చిన హామీలకు భిన్నంగా వ్యవహరిస్తుందన్నారు. ఐసిడిఎస్ రక్షణకు వ్యతిరేకంగా అత్యధిక దుర్మారంగా కేంద్రం చేసిన నిర్ణయాలకు రాష్ట్రంలో అమలు చేయాలని చూడడం అన్యాయమన్నారు. పీఎం శ్రీ స్కూల్, సంచార అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్రంలో ఏర్పాటు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తాయన్నారు. పేద పిల్లల ఆరోగ్య భద్రత, ప్రీ స్కూల్, గర్భిణీ స్త్రీల పౌష్టిక ఆహారం ప్రమాదంలో పడేస్తున్నారని అన్నారు. ఈ ఐసిడిఎస్ వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో వెంటనే ఆపాలని ఎన్ఈపి చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని అంగన్వా టీచర్స్ హెల్పర్స్ కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని పర్మినెంట్ చేయాలని కోరుతూ 48 గంటల కార్యక్రమాన్ని నిర్వహించమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, ఏం.గంగన్న సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ కుమార్, నాయకులు దర్శనాల నగేష్, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు డీ.వెంకటమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు డీ. సునీత, జే.సుభద్ర, నాయకులు ముక్త పంచపుల నర్మద, మల్లికాంబ, నజీమ, లక్ష్మి, భాగ్యశ్రీ, విశాఖ, సంగీత పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకుగాను 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రశ్న, జవాబు పత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు ను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు పరచి, పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు లేని పరీక్ష కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆయా మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలను రాయబోవు విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా వారిలో మానసిక స్థైర్యం నింపాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు పద్మ, లింబాద్రి, ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా రేసు మమత..



తుంగతుర్తి :అమృత్ తెలంగాణ: ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు' అనే నానుడిని తిరగరాశారు కొందరు మహిళలు.'ఇల్లాలి చదువు సమాజానికి వెలుగు'అని చాటిచెబుతున్నారు. ఇంటికి, వంటింటికే పరిమితం కాకుండా ఉద్యోగాల బాట పడుతున్నారు. ఒకప్పుడు ప్రభుత్వ శాఖల్లో ఎక్కడో ఒక చోట, ఏదో ఓ స్థాయిలో ఎవరో ఒక మహిళ దర్శనమిచ్చేది. కానీ నేడు అన్ని శాఖల్లోనూ మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. పేదరికంలో పుట్టినా, అనేక ఆటంకాలున్నా అన్నింటినీ అధిగమించి ప్రభుత్వ కొలువులు దక్కించుకొని ఔరా అనిపిస్తున్నారు. మగవాళ్లతో పోటాపోటీగా అమ్మాయిలు ప్రిపేర్ అవుతున్నారు. 'శ్రమనీ ఆయుధమైతే విజయం బానిసగా మారుతుంది' అని సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన అమ్మాయి రేసు మమత నిరూపించింది. చిన్ననాటి నుండి చదువులో చురుకుగా ఉండే రేసు మమత పట్టు వదలకుండా ప్రయత్నిస్తే ప్రభుత్వ కొలువు సాధించడం పెద్ద కష్టతరం ఏమీ కాదని నిరూపించింది. ఆత్మవిశ్వాసం కుటుంబ ప్రోత్సాహంతో స్వతహాగా పోటీ పరీక్షలకు సిద్ధమై హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. మండలంలోని తూర్పుగూడెం గ్రామానికి చెందిన రేసు నరసయ్య వసంతల కుమార్తె రేసు మమత హాస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైంది. మమతకు అదే గ్రామానికి చెందిన మధుతో వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నారు వారి బాగోగులు చూస్తూ పోటీ పరీక్షలకు ప్రిపేరై ఉద్యోగం సాధించడంతో పలువురు అభినందించారు.

# తాగునీటి కార్యాచరణ ప్రణాళిక, భూగర్భ జలమట్టం మెరుగుదల చర్యల పై సంబంధిత జడ్పీ సీఈఓ,అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా



అమృత్ తెలంగాణ: అదిలాబాద్ జిల్లా మంగళవారం తాగునీటి కార్యాచరణ ప్రణాళిక, భూగర్భ జలమట్టం మెరుగుదల చర్యల పై సంబంధిత జడ్పీ సీఈఓ,DRDO, DPO, DLPO, JDA, DD భూగర్భ జలశాఖ, గ్రిడ్ ee, de, ae, ఎంపిడిఓ లు, ఎంపీవో లు, EC అధికారులతో మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమావేశం ఏర్పాటు చేసి క్రిటికల్ హ్యాబిటేషన్, లపై సమావేశం నిర్వహించి మండలాల వారీగా ఉన్న త్రాగునీటి సమస్యల పై ఆరా తీశారు. త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని , మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాను పటిష్టం చేయాలని, లీకేజీలను వెంటనే సరిచేయాలి, బోర్లు, పంపుల మరమ్మతులు చేయాలని, నీటి వనరులను గుర్తించాలని పలు సూచనలు సలహాలు చేశారు.అలాగే ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

ముందస్తు చర్యలు:

మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా పటిష్టం:

మిషన్ భగీరథ నీటి సరఫరాను పటిష్టంగా చేయాలి, నీటి సరఫరాలో గల లోపాలను సరిచేయాలి.

లీకేజీలు, మరమ్మతులు:

నీటి పైపుల లీకేజీలను వెంటనే సరిచేయాలి, బోర్లు, పంపు!.

ల మరమ్మతులు చేయాలి.

నీటి వనరుల గుర్తింపు:

స్థానికంగా ఉన్న నీటి వనరులు, బోరు బావులను గుర్తించాలి.

అవగాహన కల్పన:

ప్రజలకు నీటిని సంరక్షించే అవసరం గురించి అవగాహన కల్పించాలి.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు:

నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా:

అత్యవసర సమయాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

సమీక్షలు:

నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహించాలి.

సకాలంలో నివేదికలు:

గ్రామాలు, మున్సిపాలిటీల్లో నీటి సమస్యను గుర్తించి వెంటనే నివేదిక అందించాలి.

నీటి సరఫరా ప్రణాళికలు:

ప్రతి గ్రామం, ప్రతి బస్తి, ప్రతి మున్సిపల్ వార్డులో త్రాగునీటి సరఫరా ప్రణాళికలు రూపొందించుకోవాలి.

పటిష్టమైన చర్యలు:

నీటి లీకేజీ లను ఎప్పటికప్పుడు నియంత్రించేల పటిష్ట చర్యలు చేపట్టాలి.

బోర్లు, పంపుల మరమ్మతులు:

జిల్లా వ్యాప్తంగా ఉన్న త్రాగు నీటి పంపులు, బోరు బావుల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆన్నారు.

అదిలాబాద్ రూరల్, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, సిరికొండ,

బజార్ హత్నూరు లలోని క్రిటికల్ హాబిటేశన్ లలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పంప్ హౌస్, బోర్ వెల్స్, బావులు, మిషన్ భగీరథ పైప్ లైన్ లికేజీలను వెంటవెంటనే గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

EGS మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGA), ఇది గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన ఒక పథకం. నైపుణ్యం లేని పని చేయడానికి ముందుకు వచ్చే ప్రతి గ్రామీణ కుటుంబానికి, ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల పనిని హామీ ఇస్తుంది. ఈ సందర్భంగా వేసవిలో ఎండల తీవ్రత మరీ రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో ఉదయం 6.00 గంటల నుండి 11.00 గంటల వరకు పనులు చేసేలా చర్యలు చేపట్టాలని drdo ను ఆదేశించారు.

ఉపాధి కూలీలకు పని ప్రదేశం లో రక్షణ కల్పించేందుకు ఉపాధి పథకంలో వాటర్ బెల్ విధానాన్ని అమలుచేయాలని, పనులకు హాజరయ్యే కూలీలకు గంటకోసారి నీళ్ళు త్రాగేలా పని ప్రదేశం లో ఏర్పాట్లు చేయాలని , నీడనిచ్చే షెడ్లు, ORS ప్యాకెట్స్, సరైన మందుల కిట్ అందుబాటులో ఉండాలని , వేసవి కాలం వెళ్ళేంతవరకు ఈ నాలుగు నెలలు పని ప్రదేశం లో వసతులు కల్పించాలని, తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# మాదిగల చిరకాల కోరిక ఏబిసిడి వర్గీకరణ..



భువనగిరి :అమృత్ తెలంగాణ: మాదిగల చిరకాల కోరిక ఏబిసిడి వర్గీకరణ కోసం రాష్ట్ర అసెంబ్లీలో బిల్లులు చట్టబద్ధత కల్పించినందుకు ప్రభుత్వానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటంలో అమరులైన త్యాగ ఫలితమే ఈనాటి ఏబిసిడి వర్గీకరణ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తను ఇచ్చిన మాట ప్రకారం వర్గీకరణ కట్టుబడి ఉండడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కూరెళ్ళ రమేష్ మాదిగ, రుషి మహేష్ బహిరపాక నాగరాజు బోట్ల శ్రీనివాస్, సంఘ స్వామి, కొంపల్లి వెంకట్, వెల్మజాల యాదయ్య, బైరపాక సురేష్ పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి..

భువనగిరి : అమృత్ తెలంగాణ: ఓటరు జాబితా సవరణ, బూత్ స్థాయి ఎజెంట్ల నియామకం వంటి నిర్వహణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు మినీ మీటింగ్ హాలులో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం పై జిల్లా కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సూచనలను, అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి 257 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, అందులో పురుషులు 1,09,820, మహిళలు 1,12,830 , ఇతరులు ఒక్కరు చొప్పున ఉన్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి 309 పోలింగ్ స్టేషన్ లు ఉన్నాయని, అందులో పురుషులు 1,18,297 , స్త్రీలు 1,19,931 , ఇతరులు 20 చొప్పున ఉన్నారని, మొత్తం కలిపి 4,60,899 ఓటర్లు ఉన్నారన్నారు.

# ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి

రంగారెడ్డి :ఆశాలకు రూ 18 వేల వేతనం ప్రస్తుత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గరాములు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసిల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18 లక్షలు వేతనం నిర్ణయించి ప్రమోషన్, పీఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా గ్రామాల్లో పేదలకు ఆరోగ్య సేవలు చేస్తున్న ఆశాలకు ఉద్యోగ భద్రత లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని తెలిపారు. ఆశాలకు రూ.50లక్షల ఇన్సూరెన్స్ అమలు చేసి మరణించిన ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు ఇవ్వాలన్నారు.

# అడవిపై సర్వాధికారాలు గిరిజనులవే



అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: ఏజన్సీ అడవి పై సర్వాధికారాలు గిరిజనుల వే నని,వారికి మౌళిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ ప్రకటించారు. ఆయన మంగళవారం మండలంలోని కావడిగుండ్ల,గాండ్లగూడెం లలో రెండో రోజు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడారు. మారుమూల ప్రాంతం కొండ కోనల్లో నివసించే ఆదివాసి గిరిజనులకు సేవ చేసుకునే అవకాశం అధికారులకు దక్కిందని అటువంటి అధికారులు మీ కార్యాలయాలకు వచ్చే గిరిజనుల పట్ల మర్యాద పూర్వకముగా పలకరించి వారి సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తే జీవితాంతం గిరిజనులు మిమ్మల్ని దేవుళ్ళ భావిస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండ కోనల్లో నివసించే గిరిజనులకు అడవుల పై పూర్తి ఆధిపత్యం ఉందని అందుకు ఫారెస్ట్ అధికారులు అడ్డు చెప్ప రాదని,అడవులలో దొరికే అటవీ ఫలాలతో మొదలుకొని ప్రతి అంశంలో వారికి హక్కు ఉంటుందని అన్నారు. కొండ రెడ్ల గిరిజనులు నివసించే ఆవాసాలు లో తప్పనిసరిగా రోడ్డు మరియు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఫారెస్ట్ అధికారులు తప్పనిసరిగా అవకాశం కల్పించాలని, ఫారెస్ట్ చట్టంలో ఏమైనా లోసుగులు ఉంటే గిరిజనుల సౌకర్యార్థం సవరించాలని, 9 కొండ రెడ్ల గ్రామాలలో ఉన్న గిరిజనులకు రోడ్డు, కరెంటు సౌకర్యం ఒక నెలలో పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అలాగే 152 సర్వే నంబర్ కింద 3372 ఎకరాల పొలం గిరిజనులకు సాగు చేసుకోవడానికి సమస్యగా ఉన్నందున దానికి సంబంధించిన సమస్యను కూడా 15 రోజుల్లో పరిష్కరించాలని, అలాగే కొత్తగా చెక్ డ్యామ్ లలో నిర్మాణానికి మూడు నెలల్లో ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.

అలాగే గిరిజనులు కోరిన ప్రకారము మినీ ఐటీడీఏ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని, తండాలో గూడేలలో గిరిజనులకు విద్యుత్ కనెక్షన్ కొత్త కరెంట్ పోల్స్ నిర్మాణం, పోడు పట్టాలు ఉన్నవారికి పోడు పట్టాలు ఉన్నవారికి గిరి వికాసం ద్వారా కరెంటు బోర్లు మోటార్లు ఇప్పించాలని, అలాగే ఇక్కడి పాఠశాలలో పదవ తరగతి పూర్తి అయిన తర్వాత ఇంటర్మీడియట్ చదువు కొరకు కాలేజీ ఏర్పాటుకు ప్రతిపాదనలు విద్యాశాఖ వారికి పంపించాలని,ఈఎంఆర్ఎఫ్ పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు సమకూరుస్తున్నందున విద్యార్థులను చేర్పించే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం ఆర్టిసి ఎండి సజ్జనార్ తో మాట్లాడి వారం రోజుల్లో బస్సు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు. దేశంలో 12 కోట్ల గిరిజనులు నివసిస్తున్న తండాలను అభివృద్ధి దిశలో తీసుకు వెళ్ళడానికి ఎస్టీ కమిషన్ కేంద్ర ప్రభుత్వం నియమించిందని అందుకు గిరిజనులు ఏ సమస్య ఉన్న వెంటనే ప్రత్యేక వెబ్సైట్ www.ncst.nic.in% ýñ<' %jatothu hussain @ncst.nic.in ద్వారా దరఖాస్తు తో పాటు ఫోన్ నెంబర్ తప్పనిసరిగా రాసి తనకు తెలియజేయాలని మీ యొక్క సమస్యను తప్పనిసరిగా పరిష్కరిస్తానని అన్నారు. అంతకుముందు కావడిగుండ్ల లోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలను సందర్శించి గిరిజన విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని, ప్రస్తుతం ఈ పాఠశాలలో డైనింగ్ హాల్ కిచెన్ మరియు డార్మెటరీ విద్యార్థినీ విద్యార్థులకు తరగతి గదులు సరిపడా లేవని తన దృష్టికి వచ్చినందున గ్రామస్తులు 5 ఎకరాల స్థలం ఇస్తున్నందున వెంటనే వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి పాఠశాల నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ మాట్లాడుతూ కావడి గుండ్ల, గాండ్లగూడెం గ్రామాలలోని గిరిజన రైతులకు సంబంధించిన పోడు పట్టాలు దాదాపు 60 మంది గిరిజనులకు అందించడం జరిగిందని ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే వారికి తప్పనిసరిగా సర్వే చేయించి అందిస్తామని అన్నారు.

పోడు పట్టాలు ఉన్న గిరిజన రైతులకు కరెంటు బోరు మోటారు అందించడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అందరికీ అందేలా చూస్తామని, చదువుకున్న గిరిజన నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఐటిడిఏ ద్వారా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని కానీ ఎవరు సరిగా వినియోగించు కోవడంలేదని, జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన వారు తప్పనిసరిగా ఖమ్మం కొత్తగూడెం హైదరాబాదు లో నెలకు 18 వేల నుండి 20 వేల వరకు వేతనం తో విధులు నిర్వహించి జీవనోపాధి పెంపొందించుకోవచ్చు అని, త్వరలో గిరిజన యువతి యువకుల సౌకర్యార్థం దమ్మపేట, అశ్వారావుపేటలో జాబ్ మేళా నిర్వహిస్తామని, గాండ్లగూడెం నుండి చెన్నాపురం వెళ్లడానికి 5 కిలోమీటర్ల మీద రోడ్డు వేయడానికి డిసెంబర్ మాసంలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించడం జరిగిందని, ప్రతిపాదనలో రాగానే ఫారెస్ట్ వారి క్లియరెన్స్ తీసుకొని రోడ్డు నిర్మాణం పూర్తిచేసి తొందర్లోనే బస్సు సౌకర్యం కల్పిస్తామని, పోడు పట్టాలు తీసుకున్న రైతులు తక్కువ దిగుబడి తో అధిక లాభాలు వచ్చే పంటలు వేసుకోవాలని, అలాగే బోర్లు మోటార్లు వేయని పొలాలలో చెక్ డ్యామ్ లు తప్పనిసరిగా వేసవిలో కట్టిస్తామని, ఐటీడీఏ భద్రాచలానికి రావడానికి ఇబ్బందులు పడుతున్న గిరిజనుల సౌకర్యార్థం ప్రతి నెలకు ఒకసారి దమ్మపేట లో మినీ గిరిజన దర్బార్ నిర్వహించి గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని, అలాగే ఐటీడీఏ కార్యాలయం కు వచ్చే గిరిజనులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి రావడానికి కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేస్తామని తప్పనిసరిగా గిరిజనులు ఆ కంప్లైంట్ బాక్స్ లో వేయాలని అన్నారు. తనను సంప్రదించడానికి గిరిజనులు సోమా, గురువారాల్లో రావచ్చని, మిగతా రోజులలో సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఐటీడీఏ కు రావాలని అన్నారు. అనంతరం వివిధ సమస్యల గురించి గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. దారా ప్రసాద్ చైర్మన్ ఆధ్వర్యంలో మల్లాయిగూడెం, రామన్నగూడెం గ్రామంలోని 12 మంది సభ్యులు, 180 మంది రైతులు కలిసి నడుపుతున్న జీవా ప్రాజెక్ట్ కమిటీ వారు ఏర్పాటు చేసిన తృణధాన్యాలు, చిరు ధాన్యాల స్టాల్ ను పరిశీలించి, వాటితో తయారుచేసిన వంటకాలను చవిచూశారు. ఈ కార్యక్రమంలో జేవీఆర్ ట్రస్ట్ చైర్మన్ జలగం ప్రసాదరావు, ఎఫ్ డి ఓ దామోదర్ రెడ్డి, ఎస్సీ ఎన్పీడీసీఎల్ మహేందర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఏ టి డి ఓ చంద్రమోహన్, మాజీ సర్పంచులు భూ లక్ష్మి, చిలకమ్మా, డి ఈ బాపనయ్య, ఏఈ ప్రసాద్ మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతం చేయాలి



భువనగిరి : అమృత్ తెలంగాణ: ఇందిరమ్మ ఇండ్లకు సంబదించిన లబ్ధిదారుల నిర్మాణాల పనుల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు,యమ్ పి ఓ ల తో ఇందిరమ్మ ఇండ్లు, త్రాగు నీరు, పన్ను వసూళ్లు, ఎల్అర్ఎస్, లపై అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలసి మండలాల వారిగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ఎంపికైన ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ ను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎల్-1, ఎల్ -2, ఎల్ -3 జాబితాలోని కుటుంబ వివరాలను పరిశీలించాలన్నారు. అర్హులైన నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించే విధంగా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన వారందరూ గడువు లోగా తమ ప్లాట్లు రేగులరెట్మైజ్ చేసుకోవాలన్నారు. ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రాయితీని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో సమగ్రంగా గ్రామాలలో పరిశీలన చేయాలని సూచించారు. అవసరమైన చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలన్నారు. ఆయా గ్రామాల వారీగా నీటి సరఫరా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని అన్నారు. చేతి పంపులు, బోరు బావులకు అవసరమైన చోట తక్షణమే మరమ్మతులు జరిపించాలని,అవసరమైన చోట ముందస్తు మంచి నీటి బోర్ వేల్ ను, హైర్ బోర్ వేల్ ను ముందుగానే గుర్తించాలి. ముందు ముందు ఎండలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తగు ఏర్పాట్లు చేసుకోవాలి తెలిపారు. టాక్స్ కలెక్షన్ ఖచ్చితంగా వసూల్ చేయాలి వసూల్ చేసిన టాక్స్ రికాన్సిలేషన్ చేసి బ్యాంకు లో జమ చేయాలి. లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గ్రామాలలో ఎంపికైన ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతం గా పూర్తి చేయాలని, ఎంపికైన గ్రామ పంచాయతి సెక్రెటరీలను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని సంబంధించిన ఇండ్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారులు, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి డి.ఆర్.డివో నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్, హౌసింగ్ డిప్యూటీ ఈఈలు టి నాగేశ్వర రావు, ఎం శ్రీ రాములు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఔషధ నిల్వలను తనిఖీ చేసిన డాక్టర్ రాజేశం

భువనగిరి : అమృత్ తెలంగాణ:భువనగిరి మండలంలోని బొల్లెపల్లి పిహెచ్.సి ని డ్రగ్స్ టాస్క్ ఫోర్స్ కమిటీ ,టిబి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం ,నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ ,యాదాద్రి జిల్లా డిఎంహెచ్ఓ డా.మనోహర్ బోల్లపల్లి ఔషధ నిల్వలను, ఆన్లైన్ ఈ ఔషాది సేవలను తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవల పై సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డా మురళి , ఫార్మసీ సూపర్వైజార్ వీరారెడ్డి, శ్రీనివాసరావు, స్టేట్ హెల్త్ ఆఫీసర్ మోగిరాల శ్రీనివాస్, రేణుకా, పుష్ప, సురేష్ కుమార్, స్వాతి,కవిత, అన్వర్, జె వి ఎన్ పాల్గొన్నారు.

## వావ్ చీర కట్టులో నీ అంత అందంగా మరెవ్వరు ఉండరేమో..!



హీరోయిన్స్ ను మోడ్రన్ డ్రస్ ల్లో స్కిన్ షో డ్రస్ ల్లోనే చూడాలని అభిమానులు ప్రేక్షకులు కోరుకుంటూ ఉంటారు. స్కిన్ షో చేసే వారికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.. అంతెందుకు స్కిన్ షో ఎక్కువగా చేసే హీరోయిన్స్ యొక్క ఇన్ స్టా గ్రామ్ పేజ్ కే ఎక్కువ మంది ఫాలోవర్స్ ఉంటారు. అయితే కొద్ది మంది హీరోయిన్స్ చీర కట్టు లో కూడా చూపు తిప్పుకొనివ్వకుండా అందంగా ఉంటారు అంటూ ఇలాంటి ఫోటోలను చూసిన సందర్భంలో అనిపిస్తూ ఉంది. కీర్తి సురేష్ కెరీర్ ఆరంభం నుండే స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. స్కిన్ షో చేయని హీరోయిన్స్ కు పెద్దగా ఆఫర్స్ దక్కిన సందర్భాలు ఇండస్ట్రీలో లేవు. ఈ మధ్య కాలంలో హీరోయిన్ అంటే మినిమం నడుము నాభి తొడలు చూపించాల్సిందే. కానీ కీర్తి సురేష్ మాత్రం వాటికి దూరంగా ఉంటూ ఇలా పద్దతైన చీర కట్టులోనే కనిపిస్తూ వచ్చింది. చీర కట్టు లో కనీసం నడుము అందం కూడా చూపించకుండా ఇంత అందంగా కనిపించగల హీరోయిన్ కీర్తి సురేష్ తప్ప మరెవ్వరు ఉండరేమో అంటూ అభిమానులు మాట్లాడుకుంటూ ఉన్నారు. ముద్దుగుమ్మ కీర్తి సురేష్ ఎరుపు చీరలో మెరిసి పోతుంది అంటూ అభిమానులు తెగ లైక్ చేస్తున్నారు. అందాలు ఆరబోయడం కంటే ఇలా చీర కట్టులో పద్దతైన అమ్మాయిగా నే కీర్తి సురేష్ ను చూడాలని తాము కోరుకుంటున్నాం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ కీర్తి సురేష్ సర్కారు వారి పాట సినిమాలో కాస్త స్కిన్ షో చేసేందుకు ప్రయత్నించింది. ముందు ముందు మరింతగా స్కిన్ షో చేస్తుందా అనేది చూడాలి.

## జీరో సైజ్ నడుముతో మతి పోగొడుతోంది బాబోయ్



పదేళ్ల క్రితం వచ్చిన లవ్లీ సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ. ఈ అమ్మడు మొదట్లో ఒకటి రెండు సక్సెస్ లు దక్కించుకున్నా ఆ తర్వాత మాత్రం అదృష్టం కలిసి రాకపోవడంతో ఫెయిల్యూర్ లను చవి చూడాల్సి వచ్చింది. ఫెయిల్యూర్స్ వల్ల ముద్దుగుమ్మ శాన్వి శ్రీవాస్తవ కొన్నాళ్ల పాటు కనిపించకుండా పోయింది. తిరిగి సినిమా ఇండస్ట్రీలో పాగా వేసేందుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. పదేళ్ల క్రితం లవ్లీ సినిమాలో ఎలా అయితే కనిపించిందో ఇప్పుడు కూడా అంతే ఫ్రెష్ ఫేస్ తో అందంగా కనిపిస్తుంది అంటూ ఈ ఫోటోలు చూస్తూ ఉంటే అనిపిస్తుంది. అందాల విందు విషయంలో ఈ అమ్మడు ముందు ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఇన్ స్టా లో ఈమె షేర్ చేసిన ఈ ఫోటో అందరి హృదయాలను దోచుకుంటుంది అనడంలో సందేహం లేదు. కనిపించని కనిపించకుండా ఉన్న నడుము అందంను ఈమె చూపించింది. జీరో సైజ్ నడుముకు ప్రత్యక్ష సాక్ష్యం అన్నట్లుగా చాలా మంది ఈమె నడుముకు కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు అయినా కూడా ఇంత అందంగా కనిపిస్తున్న శాన్వి శ్రీవాస్తవ కి యంగ్ హీరోలు ఇప్పటికైనా అవకాశం ఇవ్వాలంటూ ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాలతో సక్సెస్ అవ్వలేక పోతున్న శాన్వి ఇలా ఇన్ స్టా ఫోటోలతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇలా అయిన మళ్లీ సినిమాల్లో ఈమెకు ఆఫర్స్ రావాలని ఆశిస్తున్నారు. కేవలం సినిమాల్లోనే కాకుండా ఈమె సిరీస్ ల్లో కూడా నటిస్తే బాగుంటుందనే అభిప్రాయం ను కొందరు వ్యక్తం చేస్తున్నారు.

## ఆదిపురుష్ బ్యూటీ చీర కట్టులో 'షో' అదుర్స్



తెలుగు లో చాలా సంవత్సరాల క్రితమే ఒక సినిమా లో నటించిన ముద్దుగుమ్మ కృతి సనన్ మళ్లీ ఇన్నాళ్లకు తెలుగు హీరో ప్రభాస్ తో కలిసి ఆదిపురుష్ సినిమా లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ అమ్మడు ప్రస్తుతం బాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా దూసుకు పోతుంది. స్టార్ హీరోలకు ఈమె మోస్ట్ వాంటెడ్. భాష ఏదైనా అందరూ హీరోయిన్స్ సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్ స్టా లో అందాల ఆరబోత చేయడం కామన్ గా మారింది. బాలీవుడ్ లో ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే కృతి సనన్ అందాల ఆరబోత విషయంలో ఒక అడుగు ముందే ఉంటుంది అనడంలో సందేహం లేదు. కృతి సనన్ స్కిన్ షో చేసినా లేదంటే ఇలా చీర కట్టు లో కనిపించినా కూడా అభిమానులు ఆమెను ఆరాధిస్తూనే ఉంటారు.. అభిమానిస్తూనే ఉంటారు అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు ఎంతటి బిజీగా ఉన్నా కూడా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ను రెగ్యులర్ గా షేర్ చేసి అభిమానులను సంతృప్తి పర్చుతోంది.




## అందాల వేదిక.. నాభి అందాలతో స్టన్నింగ్ లుక్



బాణం అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన క్యూట్ హీరోయిన్ వేదిక ఆ తర్వాత తెలుగు తమిళం కన్నడ అని భాషా బేధాలు లేకుండా ప్రతి ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వస్తోంది. ఇక ఈ బ్యూటీ మొదట్లో చాలా హోమ్లీ గా కనిపించినప్పటికీ ఇప్పుడు మాత్రం గ్లామర్ ప్రజెంటేషన్ తో ఆశ్చర్యపరస్తోంది. ఎప్పటికప్పుడు వేదిక సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్స్ తో ఆకట్టుకుంటూనే ఉంది. ఇటీవల కాలంలో ఇన్స్టాగ్రామ్ లో అత్యధిక ఫాలోవర్స్ ను సంపాదించుకున్న వారిలో వేదిక కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ మొదట్లో పెద్దగా గ్లామరస్ పాత్రల్లో అయితే కనిపించలేదు. ఇప్పుడు మాత్రం ఎలాంటి పాత్ర వచ్చిన సరే చేయడానికి సిద్ధంగా ఉన్నాను అని ఈ ఫోటోషూట్స్ ద్వారా చెప్పుకునే చెబుతోంది. గతంలో వేదిక బికినీ అందాలతో కూడా స్టన్ అయ్యేలా చేసింది. ఇక తెలుగులో ఆమె బాణం తర్వాత మళ్ళీ అలాంటి మంచి సినిమాలో కనిపించింది లేదు. మధ్యలో బాలయ్య బాబుతో అలాగే మరికొన్ని చిన్న సినిమాల్లో నటించింది కానీ అవి ఏమీ వర్కౌట్ కాలేదు. ఇక తమిళంలోనే ఎక్కువగా అవకాశాలు అందుకుంటూ స్టార్ హీరోయిన్ గా గుర్తింపు అందుకోవడానికి ప్రయత్నాలు అయితే చేస్తోంది. రీసెంట్ గా అమ్మడు నడుము అందాలను హైలెట్ చేసిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఇంతకుముందు వేదిక బికినీలో కనిపించినప్పటికీ ఈ నాభి అందాలు మాత్రం అంతకుమించి అనేలా ఉన్నాయి అని ఆమె ఫాలోవర్స్ చాలా పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఏదేమైనా వేదిక మాత్రం గ్లామర్ పాత్రల్లో నటించడానికి ఆసక్తి చూపిస్తోంది. కానీ ఆమె అనుకున్నంత రేంజ్ లో మాత్రం అవకాశాలు రావడం లేదు. ఇక వేదిక ప్రస్తుతం తమిళ సినిమాలు మాత్రమే కాకుండా కన్నడ ఇండస్ట్రీలో కూడా మంచి అవకాశాలు అందుకునే ప్రయత్నం చేస్తుంది. ఇక తెలుగులో కూడా ఈ బ్యూటీకే రవితేజ సినిమాలో అవకాశం వచ్చే ఛాన్స్ ఉన్నట్లుగా కూడా కథనాలు వెలువడుతున్నాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- sigidiamruth404@gmail.com